క్లుప్తంగా

కళాశాలలో గ్లోబల్ రీసైక్లింగ్ డే



గ్లోబల్ రీసైక్లింగ్ డేలో విద్యార్థుల ప్రదర్శన

నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగంలో మంగళవారం గ్లోబల్ రీసైక్లింగ్ డేను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడారు. నిత్యజీవితంలో వినియోగించే ప్రతి వస్తువు వినూత్నంగా ఉపయోగపడుతుందన్నారు. వ్యర్థాల పునర్వినియోగంపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు సందినేని వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, అధ్యాపకులు ప్రవీణ, మధుసూదన్‌రెడ్డి, శంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, శివశంకర్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే

నకిరేకల్ : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అమోదం పొందిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని తన చాంబర్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యేలు మంగళవారం రాత్రి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కలిసిన వారిలో జుక్కల్, తుంగతుర్తి, మానకొండూర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు ఉన్నారు.

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగం ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణులు

చండూరు : మండల కేంద్రంలో మునుగోడు బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ మహోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహస్రాధిక యజ్ఞలు రాజేశ్వరశర్మ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సహస్ర ప్రతిష్టాచార్యులు డేరం భాస్కర్‌శర్మ, మునుగోడు బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు చిరువెల్లి ప్రవీణ్‌శర్మ, పి.వెంకటరమణశర్మ, మాడా పాపయ్యశర్మ, మాడా వెంకటరమణ శర్మ, ఉప్పల్ అనిల్‌కుమార్ శర్మ, ఉప్పల అనంతగిరి శర్మ, అఖిలాష్ శర్మ, శ్రీధర్ పాల్గొన్నారు.

ఆలయంలో మొక్కుబడి కల్యాణం

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన భక్తులు ఆలయంలో మొక్కుబడి కల్యాణాన్ని దేవస్థాన అర్చకుడు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య, ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

నల్లగొండ : పట్టణంలోని శివాజీనగర్‌లో గల విశిష్ట స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఎస్ఆర్ఎఫ్ అండ్ ఎస్ఈ ఒలింపియాడ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో విద్యార్థులు ఆద్యశ్రీ, మోహన కృష్ణ యశస్విని జిల్లా స్థాయిలో ఆంగ్లం, గణిత శాస్త్రంలో ప్రథమ స్థానాల్లో నిలిచారు. మరో ఏడుగురు విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

యువత బెట్టింగ్‌యాప్‌లకు దూరంగా ఉండాలి

నల్లగొండ : యువత బెట్టింగ్‌యాప్‌లకు దూరంగా ఉండాలని నలగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు అన్నారు. మంగళవారం పట్టణంలోని శివాజీనగర్ చౌరస్తాలో బెట్టింగ్ యాప్‌లపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే 100నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

ఆశాలకు రూ.18వేల వేతనం అందించాలి

మర్రిగూడ : ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో ఆశాలకు రూ.18వేల వేతనం నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ బక్క శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆశాలు జంపాల వసంత, ఏర్పుల పద్మ, పానుగోటి సునీత, పల్లె కౌసల్య, ధనమ్మ, యాదమ్మ, సునీత, పద్మ, అరుణ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

నకిరేకల్ : అసెంబ్లీలో ఎస్సీ, బీసీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడం చరిత్రాత్మకమని టీపీసీసీ మేనిఫెస్టో సభ్యుడు చామల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య అన్నారు. బిల్లుల ఆమోదం పట్ల మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక మెయిన్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ, బీసీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న, కాంగ్రెస్, వివిధ సంఘాల నాయకులు గాదగోని కొండయ్య, కొండ వెంకన్న, మాచర్ల సైదులు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కందాల భిక్షంరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, వేమవరపు నర్సింహులు, పద్మ, రాజు, వెంకన్న పాల్గొన్నారు.



నకిరేకల్ : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



నల్లగొండ టౌన్ : మిఠాయిలు తినిపించుకుంటున్న బీసీ సంఘం నాయకులు



కట్టంగూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై హర్షం

నల్లగొండ టౌన్ : అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల్ల దీపేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో పెండ్యాల వెంకటేశ్వర్లు, బొల్ల నాగరాజు, వనం వెంకటేశ్వర్లు, రంగారావు, ప్రశాంత్, వేణు, కోటేష్, పవన్‌కుమార్, సంతోష్, సాయి, అరవింద్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేతేపల్లి : విద్య, ఉపాధి రంగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల అమలు బిల్లుకు ప్రభుత్వం అసెంబ్లీలో అమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, నాయకులు కోట మల్లికార్జునరావు, ఎస్.మంగమ్మ, అల్లి అంజన్‌కుమార్, ఎం.కర్నాకర్ రెడ్డి, మట్టి సాల్మన్, బండమీది రవి, చింతా ఆంధ్రయ్య, కత్తుల వీరయ్య, బయ్య ముత్తయ్య, థామస్, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : అసెంబ్లీలో బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చట్ట సవరణ బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ, జడల చినమల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఎస్‌సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, దేశపాక రాజేష్, ఇబ్రహీం ఉన్నారు.

కట్టంగూర్ : అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ఆమోదించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, యాదగిరి, సైదులు, బూర్గు శ్రీను, ధార భిక్షం, నర్సింహ, ఎడ్ల రాములు ఉన్నారు.

నార్కట్‌పల్లి : అసెంబ్లీలో ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, నాయకులు సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, కొండల్‌రెడ్డి, సంపత్ తదితరులున్నారు.

జిజ్ఞాసలో ఎన్జీ కళాశాలకు ద్వితీయ బహుమతి

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఫిజిక్స్ సబ్జెక్ట్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు జిజ్ఞాసలో ఉత్తమ ప్రతిభచాటి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. మంగళవారం తెలంగాణ కళాశాల విద్యాశాఖ ఈ మేరకు ఫలితాలను ప్రకటించింది. బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న జే.రేణుక, ఎస్‌డీ.షానూర్‌బాబా, ఆర్.నవీన్, ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, ఎస్.నరేష్ బృందం ఆధునిక కలుపుతీయు యంత్రం (స్మార్ట్ అగ్రికల్చర్ వీడర్)ను రూపొందించి ఈ నెల 4న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో ప్రదర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సూపర్‌వైజర్‌గా వ్యవహరించిన ఫిజిక్స్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డిని, విద్యార్థులను ఆయన కళాశాలలో అభినందించారు. అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ వరంగి రవి, డా.అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి బి.నాగరాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్నకుమార్, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు ఎం.వెంకటరెడ్డి, సుధాకర్, మల్లేశం, మునిస్వామి, డాక్టర్ భట్టు కిరీటం తదితరులు ఉన్నారు.



విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు (ఫైల్)

కుట్టుశిక్షణ కేంద్రం ఏర్పాటు

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామంలో మహిళలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మంగళవారం క్లబ్ నల్లగొండ ప్రెసిడెంట్ యాస సరళ, లయన్స్ క్లబ్ రిజియన్ చైర్మన్ ప్రదీప్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. నేరడ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లులకు 45రోజుల పాటు కుట్టు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఇందిరా, శారద, దీపిక పాల్గొన్నారు.



శిక్షణ ప్రారంభంలో మాట్లాడుతున్న యాస సరళ

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలో జగిని టెక్స్‌టైల్స్, జగిని దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జగిని టెక్స్‌టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతూ.. 13ఏళ్లుగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా జగిని దంత వైద్యశాల ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, సతీష్, రామకృష్ణ, వెంకటేష్, రవి, నర్సింహ, శంకర్, రాములు పాల్గొన్నారు.

యువకులు, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నల్లగొండ టౌన్ : విద్యార్థులు, యువకులు గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన సే నో టు డ్రగ్స్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్పీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి బారిన యువత పడకుండా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే 100కు సమాచారం అందించాలన్నారు. యువతను చైతన్యం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో మల్లం మహేష్, కంభంపాటి శంకర్, ఆకారపు నరేష్, గుండాల నరేష్, పాలాది కార్తీక్, మారపాక కిరణ్, స్పందన, సిరి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

ఆలయ వార్షికోత్సవం

కేతేపల్లి : మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో గల బంగారు మైసమ్మ ఆలయ 8వ వార్షికోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయంలో వేద పారాయణం, జలాధివాసం, కుంకుమార్చన, తదితర పూజా కార్యాక్రమాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ ఆవరణలో దంపతులు హోమాలు నిర్వహించారు. రెండో రోజు బుధవారం అమ్మవారికి బోనాల సమర్పణ, మొక్కుల చెల్లింపు తదితర కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముదిరెడ్డి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సోమసాని వెంకట్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నల్లగొండ టౌన్ : పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని అనంతుల శంకరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో పట్టణ కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, కె.పర్వతాలు, సీహెచ్ సుధాకర్‌రెడ్డి, బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఎండీ సలీం, గుండు వెంకటేశ్వర్లు, నరసింహ, శ్యాంసుందర్, సైదులు, యాదగిరి, నరసింహ పాల్గొన్నారు.

‘పది’ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నకిరేకల్ : పట్టణంలోని శ్రీసరస్వతి పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నాన్న సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, ఇతర మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల శేఖర్ మాట్లాడారు. పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో మార్కులు సాధించే వారికి నగదుతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య, బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కాశీరాం, బీసీపీ జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య, పందిరి సురేష్, తేజోమై పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని నెమ్మాని జెడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు మంగళవారం మేడి హరికృష్ణ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ, పాఠశాల హెచ్‌ఎం ఏ.నీరజ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ బుర్రి ఎల్లేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, పద్మజ, అరుణ, మాధవిలత, పద్మావతి, నర్సింహ, శ్రీనివాస్, గోవర్ధనచారి తదితరులున్నారు.

కనగల్ : మండలంలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు రిటైర్డ్ హెచ్‌ఎం ఓరుగంటి శ్రీనివాస్ మంగళవారం పరీక్షా సామగ్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో తృప్తిగా ఉందన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు.



నకిరేకల్ : సరస్వతి పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్న నాన్న సేవా సమితి సభ్యులు

పాఠశాలకు రూ.20వేల విలువచేసే ప్రింటర్‌తో పాటు జిరాక్స్ మిషన్‌ను త్వరలో అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు ఎజాజ్ హుస్సేన్, రజిత, రమేష్‌రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, హిందురాణి, మధుసూదన్, సరిత, రాజు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఎలికట్టె జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు మంగళవారం ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డి.వెంకన్న పరీక్ష ప్యాడ్లు అందజేశారు. అనంతరం పదోతరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పి.రాంభూపాల్, ఉపాధ్యాయులు ఎస్.రవి, పి.వెంకన్న, బి.రామ్మోహన్, డి.వెంకన్న పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్‌స్కూల్, శాలిగౌరారంలోని కేజీబీవీ, వల్లాల, అడ్లూరు, ఆకారం జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 270మంది పదోతరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర సామగ్రిని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్ఓ నాగరాణి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు



శాలిగౌరారం: కేజీబీవీలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేస్తున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

చండూరు : గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ శ్రీదేవి అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన అధికారుల రివ్యూ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవడం గానీ.. ఉన్న బోర్లను మరమ్మతులు చేయించడంపై ప్రత్యేక దృష్టి చూపాలన్నారు. అధికారులు గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ దశరథ, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ మాధవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ శ్రీదేవి

డంపింగ్‌యార్డు ఎత్తివేయాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం శివారులో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డును వెంటనే ఎత్తివేయాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. డంపింగ్‌యార్డు నుంచి వస్తున్న పొగతో చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే యార్డు ఎత్తివేతకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు మల్లేబోయిన మల్లేష్ యాదవ్, చొప్పరి లింగస్వామి, బొబ్బలి సైదులురెడ్డి, నాగిళ్ల రాజు, రుద్రవరం రవీంధర్, సైదులు, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి..

శివనేనిగూడెంలో డంపింగ్‌యార్డును ఎత్తివేయాలని కోరుతూ ఆ వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, రుద్రవం లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు నూతి సైదులు, సీపీఎం పట్టణ అధ్యక్షుడు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



కట్టంగూర్ : పదోతరగతి విద్యార్థులతో ఎంఈఓ, ఉపాధ్యాయ సిబ్బంది

కట్టంగూర్ : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎం అంబటి అంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులు పాఠశాల హెచ్‌ఎం అంబటి అంజయ్యతో పాటు ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సన్మానించి షీల్డ్‌లు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నాంపల్లి : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాలేంక ఇందిరా అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పదోతరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అజయ్‌కుమార్, పల్లేటి వెంకటయ్య, సంపత్, వెంకటయ్య, రాంభూపాల్‌రెడ్డి, శంకరయ్య, సైదులు, శ్రవణ్, లక్ష్మణ్, అరుణ, నీరజ ఉన్నారు.



నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో..

స్థలాలు ఇప్పించి న్యాయం చేయాలని వినతి

నల్లగొండ టౌన్ : మా స్థలాలు ఇప్పించి తమకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణ పరిధిలోని కేశవరావునగర్ (భూదాన్‌కాలనీ) బాధితులు మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారి స్థలాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. 2004లో భూదానయజ్ఞ బోర్డు రెవెన్యూ శివారు సర్వేనంబర్ 367, 454లో 72మంది లబ్ధిదారులకు 100గజాల చొప్పున ప్రభుత్వం పట్టాలు, ప్రొసిడింగ్స్ ఇచ్చిందన్నారు. ఆ సర్వే నంబర్‌లోని స్థలాలు తనవే అంటూ ఓ రిటైర్డ్ వీఆర్‌ఓ కొన్ని సంవత్సరాలుగా తమను అందులో ఎలాంటి నిర్మాణాలు చేయకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఆయన గతంలో ఇందిరమ్మ కాలనీలోని స్థలాలను కబ్జా చేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేసి రిటైర్డ్ వీఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనలో బాధితులు వెంకటాచారి, మహేశ్వరి, విష్ణువర్ధన్‌చారి, వెంకన్న, సుజాత, కవిత, వెంకటయ్య, నారాయణమ్మ, హేమలమ్మ, శాంతి, పద్మావతి, శారద, కవిత, స్వర్ణలత, వసంతాచారీ, కాలనీవాసులు పాల్గొన్నారు.



స్థలం వద్ద నిరసన తెలుపుతున్న బాధితులు

ఎన్జీ కళాశాల ఎదుట డబ్బాల తొలగింపు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఎన్జీ కళాశాల ప్రహరీ వెంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పండ్ల వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన డబ్బాలను మంగళవారం మున్సిపల్ అధికారులు తొలగించి టౌన్‌హాల్‌కు తరలించారు. హైదరాబాద్ రోడ్డులో రహదారి విస్తరణ నేపథ్యంలో డబ్బాలను తొలగించినట్లు, 22మోడల్ డబ్బాలను ఇతర పనులకు వినియోగించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పండ్ల వ్యాపారుల కోసం ప్రహరీ వెంట రేకుల షెడ్లు నిర్మించాలని నిర్ణయించామన్నారు. కాగా మోడల్ డబ్బాలను వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసి వార్డు ఆఫీసర్లకు కేటాయించనున్నట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఓపెన్ ఫోరం

కనగల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా బుధవారం ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జయరాం మంగళవారం తెలిపారు. 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

దర్వేశిపురం ఆలయ హుండీ లెక్కింపు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపును బుధవారం ఉదయం 9గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య, చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి మంగళవారం తెలిపారు. సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

ధర్నాను విజయవంతం చేయాలి

తిప్పర్తి : నల్లగొండ పట్టణంలోని డీఈఓ కార్యాలయం ఎదుట నేడు (బుధవారం) మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు బీమగాని గణేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కార్మికులు యాదమ్మ, రుతమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, సత్తమ్మ పాల్గొన్నారు.

‘చలో పార్లమెంట్’ పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు సాధన కోసం ఈ నెల 24న జరిగే చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో చలో పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పరిపూర్ణాచారి, పెంజర్ల సైదులు, పోలె సత్యనారాయణ, నరసింహ, సతీష్ పాల్గొన్నారు.

గ్రామ పోలీస్ అధికారుల నియామకం

శాలిగౌరారం : పోలీసులు ప్రజలకు దగ్గరై మెరుగైన సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణకు గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థ ఎంతో దోహదపడుతుందని ఎస్ఐ సైదులు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని అన్ని గ్రామాలకు గ్రామ పోలీస్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

మునుగోడు : మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టెస్ట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు పాఠశాల ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.వెంకటేష్, గొపగోని ఉదయ్‌గౌడ్, సాయి, ఉపాధ్యాయులు శైలజ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు స్పోర్ట్స్ కిట్లు బహూకరణ

నకిరేకల్ : మండలంలోని చందుపట్లలో ప్రాథమిక పాఠశాలకు మంగళవారం నకిరేకల్ లయన్స్ క్లబ్, నవ్య క్లబ్‌ల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్లను బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బిచినేపల్లి ప్రకాష్‌రావు, లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్‌రావు, ప్రతినిధులు సూర్యచంద్రరావు, ఎస్.రమాదేవి, రఘునమ్మ, పాఠశాల హెచ్‌ఎం కడారి అనిత, చిక్కుళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

‘రాజీవ్ యువ వికాసం’ వర్తింపజేయాలి

చండూరు : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగ యువతకు మాత్రమే వర్తింపజేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన డీవైఎఫ్ఐ మొదటి మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఆలయంలో విద్యార్థుల పూజలు

కనగల్ : నల్లగొండ పట్టణంలోని విద్యాగ్రామర్ పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు మంగళవారం దర్వేశిపురం శ్రీరేణుక ఎల్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్లను అమ్మవారి ముందు ఉంచి మొక్కుకున్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నల్లగొండ టౌన్ : సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎగుమతి, దిగుమతి పనులు చేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూగంజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

దేవేందర్‌గౌడ్‌ను కలిసిన నాయకులు

నకిరేకల్ : పట్టణానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఆయనను కలిసిన వారిలో డాక్టర్ రౌతు వీరబ్రహ్మం, నాయకులు చనగాని వెంకన్నగౌడ్, కొండ శ్రీను, రాచకొండ గోపి, చనగాని రవి, కొండ యాదగిరి, చౌగోని వెంకన్న, మాదగోని వెంకన్న, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు 356 మంది గైర్హాజరు

నల్లగొండ: ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన ఫిజిక్స్–2, ఎకనామిక్స్–2 పరీక్షలకు సంబంధించి జిల్లాలో మొత్తం 13,346 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా.. 12,990 మంది హాజరయ్యారు. 356 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.